నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పోచమ్మమైదాన్, ఆగస్టు 25 : వరంగల్ ములుగురోడ్డులోని సప్తధామంలో సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించనున్నట్లు శివానందగురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ తెలిపారు. శివానందగురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనన్ను ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఉట్టి కొట్టే పోటీలు, రాధ, కృష్ణుడు, గోపికల వేషధారణ పోటీలు, శ్రీకృష్ణ పూజ, పిల్లలకు, మహిళలకు విడివిడిగా కోలాటం, లాయక్ అహ్మద్ శిష్య బృందంతో కృష్ణుడి పాటల కచేరి కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. వివరాలకు ట్రస్టీ బి.సాయి నారాయణను 9848423133 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఎంపీకి వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

విజయ డెయిరీని ఆధునీకరించాలి

నర్సంపేట, ఆగస్టు 25: వరంగల్ విజయ డెయిరీని ఆధునీకరించాలని విజయ కాకతీయ పాడి రైతుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకు దేవేందర్‌రావు కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన వరంగల్‌లో ఎంపీ కావ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. విజయ డెయిరీ ఆధ్వర్యంలో రోజుకు లక్ష లీటర్ల పాలను పంపిణీ చేస్తున్నామన్నారు. వరంగల్‌లో విజయ డెయిరీని 1969లో ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండో స్థానంలో ఉందని తెలిపారు. డెయిరీని ఆధునీకరిస్తే అనేక మందికి ఉద్యోగావకాశాలు, పాల ప్రొడక్ట్స్ అందుబాటులోకి వస్తాయన్నారు. ప్రజలకు నాణ్యమైన పాలను అందించొచ్చని అభిప్రాయపడ్డారు.

అర్ధరాత్రి దొంగల బీభత్సం

నగదు, బంగారం చోరీ

ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

నర్సంపేట, ఆగస్టు 25: పట్టణంలోని వరంగల్ రోడ్డులో కాకతీయ గురుకులం కరస్పాండెంట్ మేడ వరపు కమలాకర్‌రావు ఇంట్లో శనివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. పెద్ద మొత్తంలో బంగారం, నగదును దోచుకెళ్లారు. పోలీసుల కథనం ప్రకారం.. నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో కాకతీయ గురుకులం కరస్పాండెంట్ ఎం కమలాకర్ రావు నర్సంపేటలోని వరంగల్‌రోడ్డులో ఉన్న వివేకానంద కాలనీలో నివాసముంటున్నారు. పాఠశాల పనులపై తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ క్రమంలో దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. అనంతరం ఇంట్లో దాచిపెట్టిన రూ. 12 లక్షల నగదు, 10 తులాల బంగారం, 2 కిలోల వెండిని అపహరించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన కమలాకర్‌రావు ఇంటి తాళం పగులగొట్టి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్స్‌ను పిలిపించి దర్యాప్తు చేపట్టారు.

పత్తి పంటను ధ్వంసం చేసిన తమ్ముడు

- అన్న ఆత్మహత్యాయత్నం
- చికిత్స పొందుతున్న బాధితుడు

చికిత్స పొందుతున్న శంకర్

గీసుగొండ, ఆగస్టు 25: తమ్ముడు పత్తి పంటను ధ్వంసం చేశాడనే మనస్తాపంతో ఓ అన్న ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం దస్రుతండా శివారు మంగళ్‌తండాలో జరిగింది. బాధితుడు శంకర్ కుమారుడు వెంకటేశ్ కథనం ప్రకారం.. మంగళ్‌తండాకు చెందిన కేలోత్ శంకర్, కేలోత్ రవి ఇద్దరు అన్నదమ్ములు. విశ్వనాథపురం రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 549లో ఉన్న ఎకరం భూమి విషయంలో వీరి మధ్య కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు నిర్వహించినా సమస్య పరిష్కారం కాలేదు. ఐదు నెలల క్రితం గొడవలు తట్టుకోలేక శంకర్ భార్య ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా స్థానికులు కాపాడారు. ఈ నేపథ్యంలో శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, రవిపై పెట్టి కోర్టుకు పంపారు. రెండు రోజుల క్రితం శంకర్‌తో రవి మళ్లీ గొడవ పడి పత్తి పంటను ధ్వంసం చేశాడు. దీంతో శంకర్ మనస్తాపానికి గురై పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు నర్సంపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. రవి పంటను ధ్వంసం చేశాడని ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని శంకర్ కుమారుడు వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశాడు.

యాదవ సంఘం యూత్ కార్యదర్శిగా సుమన్

రాయపర్తి, ఆగస్టు 25: జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన మంచాల సుమన్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంఘం జిల్లా కమిటీ, అనుబంధ సంఘాల ఎన్నికలు సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ సారథ్యంలో ఆదివారం నిర్వహించారు. సుమన్ యాదవ్‌ను పలువురు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
jobs Apply Now!
SepTeK
★ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను. Cell: 8121225656, 8885558638.
NTW-320314
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996
TO-LET
★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బాబోయ్ కుక్కలు..

- రోడ్లపైకి రావాలంటే జంకుతున్న జనం
- మనుషులు కనబడితే దాడులు
- ఆస్పత్రుల పాలవుతున్న ప్రజలు
- నివారణ చర్యలు శూన్యం

నర్సంపేట : ప్రజలను చూసి అరుస్తున్న కుక్కలు

సంగెం కూడలిలో ఇంటి ఆవరణలో ఉన్న కుక్కలు

నర్సంపేట, ఆగస్టు 24: జిల్లావ్యాప్తంగా కుక్కల సంచారం పెరిగిపోయింది. ఏ వీధికి వెళ్లినా గుంపులుగా దర్శనమిస్తున్నాయి. దీంతో రోడ్లపైకి రావాలంటే ప్రజలు జంకుతున్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. జనాలు కనిపిస్తే చాలు.. మీదపడి కరుస్తున్నాయి. పట్టణంలోని 24 వార్డుల్లో ఇదే పరిస్థితి. నర్సంపేటలోని రద్దీ ప్రదేశాల్లోనూ కుక్కలు తిరుగుతున్నాయి. ఇటీవల కాలనీల్లో కుక్కల దాడులు పెరిగిపోయాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, పశువులపై దాడి చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. కుక్కలను నియంత్రించాలని కోరినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు వ్యాపారులు చికెన్, మటన్ వ్యర్థాలను రోడ్ల వెంట పడేస్తున్నారు. దీంతో కుక్కలు అక్కడే తిష్ట వేస్తున్నాయి. షాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వాహనదారుల వెంటపడుతూ..

సంగెం: వీధికుక్కల వల్ల రోడ్లపైకి ఒంటరిగా రావాలంటేనే పిల్లలు, పెద్దలు భయపడుతున్నారు. వాహనాలు రోడ్లపై వెళ్తుంటే వాటి వెంటపడుతూ ప్రమాదాలకు గురి చేస్తున్నాయి. ఏ వీధికి వెళ్లినా కుక్కల గుంపులు వెంటపడుతుండడంతో ప్రజలు భయంతో కాలం వెల్లదీస్తున్నారు. మండల కేంద్రంతోపాటు చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. చికెన్ సెంటర్లు ఉన్న చోట ఎక్కువగా కుక్కల గుంపులు కనిపిస్తున్నాయి. నిర్వాహకులు వ్యర్థాలను రోడ్ల పై పడేయడం వల్లే వాటి కోసం వీధి కుక్కలు గుంపులుగా రోడ్లపై తిష్ట వేస్తున్నాయి. రాత్రి వేళల్లో బైక్‌లపై వెళ్లే వాహనదారులకు కుక్కలు చుక్కలు చూపిస్తున్నాయి. కుక్కలు వెంటపడితే భయంతో కిందపడిపోయి గాయాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయి. వీధి కుక్కల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్తిమీర @ రూ. 200

కాశీబుగ్గ, ఆగస్టు 25 : వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో ఆదివారం రిటైల్ కిలో కొత్తిమీర ధర రూ. 200 పలికింది. ఇటీవల కురిసిన వర్షాలకు కొత్తిమీర పంట పాడైంది. అలాగే, పక్క రాష్ట్రాల నుంచి ఆదివారం సెలవు రోజు కావడంతో కొత్తిమీర రాలేదు. దానికి తోడు పోచమ్మ బోనాల సందర్భంగా కొత్తిమీరకు డిమాండ్ బాగా పెరిగింది. హోల్‌సెల్‌గా కిలో రూ. 160, రిటైల్‌గా రూ. 200 వరకు పలికింది.

29 నుంచి ఓపెన్ డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలు

పోచమ్మమైదాన్, ఆగస్టు 25: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2023-2024 విద్యా సంవత్సరంలో డిగ్రీ అడ్మిషన్ పొందిన రెండో సెమిస్టర్ సైన్స్ స్టూడెంట్స్‌కు ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 25 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు వరంగల్ దేశాయిపేట సీకేఎం ప్రభుత్వ కళాశాల అభ్యాసకుల సహాయ కేంద్రం కో ఆర్డినేటర్ ఎస్.అనిల్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ సీకేఎం, మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2023-2024 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొంది రెండో సెమిస్టర్ కెమిస్ట్రీ, జువాలజీ, మాథ్స్, ఫిజిక్స్, బాటనీ, కంప్యూటర్ అప్లికేషన్స్ చదివే విద్యార్థినీ విద్యార్థులు ఈ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. 70 శాతం హాజరు లేని వారికి ప్రాక్టికల్ పరీక్షలకు అనుమతించరని పేర్కొన్నారు. వివరాలకు సహాయ కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

రైలులో నుంచి పడి మహిళ మృతి

ఖిలావరంగల్/గీసుగొండ, ఆగస్టు 25: రైలులో నుంచి జారి పడి మహిళ మృతి చెందిన ఘటన ఆదివారం వరంగల్-కాజీపేట రైల్వే లేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ ఎస్సై మొహినుద్దీన్ కథనం ప్రకారం.. హనుమకొండ లష్కర్‌బజార్‌కు చెందిన సాదియా(42) నాలుగు నెలలుగా సికింద్రాబాద్ లాలాగూడలోని తన కుమారుడు సల్మాన్ వద్ద ఉంటున్నది. ఆమె ఆదివారం రైలులో ప్రయాణిస్తూ హంటర్‌రోడ్డులోని శాయంపేట రైల్వేగేటు సమీపంలో కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. రైల్వే అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి ఎంజీఎం దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

శ్రోతలను సన్మానిస్తున్న నిర్వాహకులు

రేడియో శ్రోతలకు సన్మానం

కాశీబుగ్గ, ఆగస్టు 25: ఆధునిక యుగంలో కూడా రేడియో కార్యక్రమాలు వినే శ్రోతలు ఉండడం అభినందనీయమని మదర్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిరంజీవి అన్నారు. కాశీబుగ్గలో ఆదివారం రేడియో శ్రోతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల నుంచి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి అవార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సౌత్ ఇండియా మల్టిపుల్ జాయింట్ సెక్రటరీ, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కుసుమ లింగమూర్తి, శ్రోతల సంఘం అధ్యక్షుడు గోనె రవి, ప్రధాన కార్యదర్శి అమరేందర్, దాసి రామచంద్రం, గట్ల వెంకటేశ్, గంగు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గంగదేవిపల్లిని సందర్శించిన విద్యార్థులు

గీసుగొండ, ఆగస్టు 25: మండలంలోని గంగదేవిపల్లికి ఆదివారం కేయూ ఎస్‌డీఎల్‌సీలో ఎంఎస్‌డబ్ల్యూ మొదటి సంవత్సరం చదవుతున్న 46 మంది విద్యార్థులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిని పరిశీలించారు. అనంతరం శిక్షణ కేంద్రంలో జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి, సాధించిన విజయాలను మాజీ సర్పంచ్, శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి వివరించారు. గ్రామస్తుల భాగస్వామ్యం, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దినట్లు చెప్పారు.

విద్యార్థుల బృందంతో రాజమౌళి

పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బహుజనులు పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలి

నర్సంపేట, ఆగస్టు 25: జనాభా ప్రాతిపదికన అధిక శాతం ఉన్న బహుజనులు రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుడు ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామిగౌడ్ పిలుపునిచ్చారు. సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి సందర్భంగా మోకు దెబ్బ ఆధ్వర్యంలో పట్టణంలో వరంగల్ రోడ్డు నుంచి పాకాల సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాకాల రోడ్డులో ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాగుల కిరణ్‌కుమార్‌గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, కొండగోని రవిగౌడ్, అనంతుల రమేశ్‌గౌడ్, సారయ్యగౌడ్, గొడిశాల సదానందం, శీలం వీరన్నగౌడ్, గొడిశాల మల్లయ్యగౌడ్, కందుల శ్రీనివాస్‌గౌడ్, డ్యాగల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- డీఈవో జ్ఞానేశ్వర్
- అర్బన్ రెసిడెన్షియల్‌లో స్కూల్ తనిఖీ

వంట గదిని పరిశీలిస్తున్న డీఈవో

నర్సంపేటరూరల్, ఆగస్టు 25: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని డీఈవో ఎం.జ్ఞానేశ్వర్ సూచించారు. మహేశ్వరం శివారులోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆదివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకులంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, వంట సరుకులను పరిశీలించారు. అన్ని తరగతులను కలియతిరిగి విద్యార్థుల ప్రతిభను గమనించారు. రిజిస్టర్లను తనిఖీ చేసి విధివిధానాలను ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఫిర్యాదు పెట్టెకు డీఈవో స్వయంగా సీల్ చేసి, సమస్యలుంటే ఫిర్యాదు పెట్టెలో వేయాలని సూచించారు. ఆయన వెంట ఏఎంవో సృజన్‌తేజ, పట్టణ బాలుర గురుకుల విద్యాలయం ప్రత్యేక అధికారి ఇసాక్ అలీ, మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 25: దుగ్గొండి గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జయలక్ష్మి ఆదివారం తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి బైపీసీలో 10 సీట్లు మిగిలాయని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు ఈ నెల 27న చెన్నారావుపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దరఖాస్తు అందించాలన్నారు.

సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రాయపర్తి: మండలకేంద్రం శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో పలు కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.లీల కోరారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంబీసీలో 8 సీట్లు, బైపీసీలో 5 సీటు, ఎంఎల్‌టీలో 3 సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఎస్సెస్సీ విద్యార్థులు ఈ నెల 28లోగా నేరుగా గురుకులంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకుడికి నన్నపునేని పరామర్శ

పోచమ్మమైదాన్, ఆగస్టు 25: వరంగల్ 12వ డివిజన్ దేశాయిపేటలో బీఆర్ఎస్ నాయకుడు పరికి పండ్ల రాంబాబును మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న రాంబాబు ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ సందర్భంగా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే, ఇదే డివిజన్‌కు చెందిన మొండ్రాతి సాంబయ్య చేతి గాయంతో బాధపడుతుండగా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

రాంబాబును పరామర్శిస్తున్న నన్నపునేని

సమస్యల వలయంలో సెకండ్ డాక్టర్స్ కాలనీ

- అడ్రస్ లేని పార్కు.. అధ్వానంగా రోడ్డు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

పోచమ్మమైదాన్, ఆగస్టు 25: వరంగల్ 12వ డివిజన్ సెకండ్ డాక్టర్స్ కాలనీ సమస్యల వలయంలో చిక్కుకుంది. మెయిన్ రోడ్డు పరిస్థితి అధ్వానంగా తయారైంది. మూడు దశాబ్దాల నుంచి పనులు కొనసాగుతున్నా కమ్యూనిటీ హాల్ ప్రారంభానికి నోచుకోక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఈ కాలనీలో సుమారు రెండు వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అప్పటి ఎంపీ సిరిసిల్ల రాజయ్య రూ. 10 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్, లైబ్రరీ భవన నిర్మాణం చేపట్టడానికి 2013 ఏప్రిల్ 17న శంకుస్థాపన చేశారు. ఈ నేపథ్యంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను మధ్యలోనే వదిలేశారు. మళ్లీ ఆనాటి ఎమ్మెల్యే కొండా సురేఖ 2016లో రూ. 10 లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్‌లో అభివృద్ధి పనులు చేపట్టారు. అయినా ఇప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. తర్వాత ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో రూ. 18 లక్షలను పార్కు అభివృద్ధికి మంజూరు చేశారు. కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించకపోవడంతో ఓ మానసిక దివ్యాంగుడు ఆరుబయట అడ్డా వేసి, నివాసం పెట్టాడు. చివరకు కమ్యూనిటీ హాల్ డోర్‌ను పగులగొట్టి, చిందరవందర చేశాడు. వాష్‌రూమ్స్ నిర్మాణం చేసి వాటర్ పైపులైన్ కనెక్షన్ ఇవ్వలేదు. ప్రహరీ నిర్మిస్తామని ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదు. బోరు, మోటర్ అమర్చినా కరెంటు కనెక్షన్ ఇవ్వలేదు. దీంతో పార్కు పనులు కూడా అసంపూర్తిగా మిగిలాయి. అలాగే, గతేడాది కుడా నిధులతో డాక్టర్స్ కాలనీలో రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసినా ఇప్పటివరకు అతీగతి లేదు. రోడ్డు సరిగా లేకపోడంతో సెకండ్ డాక్టర్స్ కాలనీ నుంచి ప్రయాణం సాగించే గాంధీనగర్, స్నేహనగర్, మైనార్టీ కాలనీ, మార్కండేయ కాలనీ, బూర కనకయ్య కాలనీ, మంగలికుంట ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో సౌకర్యాలు కల్పించాలని కాలనీ కమిటీ అధ్యక్షుడు మంత్రి వెంకటరమణ కోరుతున్నారు.

అధ్వానంగా మారిన కమ్యూనిటీ హాల్

గుంతలమయంగా ఉన్న మెయిన్ రోడ్డు

దేశాయిపేటలో డీఎంహెచ్‌వో వెంకటరమణ సమక్షంలో దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది (ఫైల్)

స్లమ్ ఏరియాల్లో డేంజర్

- పెరుగుతున్న డెంగీ కేసులు
- వైద్య శిబిరాలు పెంచాలని కోరుతున్న ప్రజలు

పోచమ్మమైదాన్, ఆగస్టు 25: వరంగల్ దేశాయిపేట, కాశీబుగ్గ, కీర్తినగర్ అర్బన్ హెల్త్ సెంటర్, పైడిపల్లి పీహెచ్‌సీ పరిధిలోని స్లమ్ ఏరియాల్లో డెంగీ కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. పరిసరాల శుభ్రత లోపించడం వల్ల దోమల బారిన పడిన ప్రజలు డెంగీ జ్వరాలకు గురవుతున్నారు. ఇప్పటికే పైడిపల్లి పరిధిలో నలుగురు, కీర్తినగర్ పరిధిలో ముగ్గురు, లక్ష్మీపురం పరిధిలో ముగ్గురు, కాశీబుగ్గ పరిధిలో ఇద్దరు, దేశాయిపేట పరిధిలో ఇద్దరు, ఎనుమాముల, సుందరయ్యనగర్ పరిధిలో ఒకరు చొప్పున డెంగీ బారిన పడి చికిత్స పొందుతున్నారు. గత నెలలో కొత్తవాడ, దేశాయిపేట ప్రాంతాల్లో నలుగురు డెంగీ బారిన పడి కోలుకున్నారు. ఇప్పటికే వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ దేశాయిపేట పరిధిలో పర్యటించి, ఇంటింటికీ వెళ్లి డెంగీ వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి డెంగీ నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సాంక్రియతండాలో యువకుడి అదృశ్యం

రాజ్‌కుమార్

సంగెం, ఆగస్టు 25: ఎల్గూర్‌స్టేషన్ సాంక్రియతండాకు చెందిన గుగులోత్ రావుజ్య కుమారుడు రాజ్‌కుమార్(18) అదృశ్యమయ్యాడు. మానసిక వ్యాధితో బాధపడుతున్న అతడు ఈ నెల 21న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడికి మాటలు కూడా సరిగా రావు. రాజ్‌కుమార్ ఆచూకీ కోసం ఎంత వెతికినా ఫలితం లేదు. ఈ మేరకు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు 8712685243, 8712685029 నంబర్లకులో తెలియజేయాలని ఎస్సై ఎల్.నరేశ్ కోరారు.

సీసీటీవీలు ఏర్పాటు చేయాలి

గిర్మాజీపేట, ఆగస్టు 25: వినాయక మండపాల వద్ద నిర్వాహకులు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ అన్నారు. గణేశ్ ఉత్సవ కమిటీ వారికి ఆదివారం సీఐ పలు సూచనలు చేశారు. గణేశ్ మండపాల ఏర్పాటుకు పీఎస్‌లో అనుమతి తీసుకోవాలని కోరారు. రోడ్‌పై, ప్రజలు నడిచే దారిలో మండపాలు ఏర్పాటు చేసుకోవద్దన్నారు. మండపాల వద్ద వలంటీర్లు అందుబాటులో ఉండాలని, వారి పేర్లను మండపం వద్ద నోట్‌బుక్‌లో నమోదు చేయాలన్నారు. సౌండ్ బాక్సులు, మైక్‌కు ఏసీపీ అనుమతి తీసుకోవాలన్నారు. మండపం పైకప్పును టార్పాలిన్లతో కప్పాలన్నారు. సత్యవసరమైనప్పుడడు డయల్ 100కి కాల్ చేయాలని సూచించారు.

చేనేత కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

చేనేత కార్మికులకు సన్మానం

పోచమ్మమైదాన్, ఆగస్టు 25: ఇటీవల కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రస్థాయి అవార్డులు అందుకున్న చేనేత కార్మికులు సామల సదానందం, ఆడెపు శ్రీనివాస్‌ను కొత్తవాడలో ఆదివారం ఘనంగా సన్మానించారు. పద్మశాలీ సంఘం 12వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వారికి శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో డివిజన్ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కూరపాటి సంపత్, మార్గం సాంబయ్య, కూచన ఓదెలు, మాసబత్తిని శ్రీనివాస్, ఆకునూరి జయరాములు, ఆడెపు కల్పన, సామల సుభద్ర పాల్గొన్నారు.

ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

బాబూ బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతి

పోచమ్మమైదాన్, ఆగస్టు 25: మొదటి మండల్ కమిషన్